

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,13 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# వైసిపితో బీజేపీకి ఎలాంటి చీకటి ఒప్పందాలు లేవు

- ఎన్.హెచ్ 165 గోదావరి జిల్లాల అభివృద్ధిలో 'గేమ్ ఛేంజర్'
- స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి,జనసేన కూటమితో కలిసే పోటీ
- విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కీలక వ్యాఖ్యలు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో తమకు ఎలాంటి చీకటి ఒప్పందాలు లేవని, ఆ పార్టీ ఆడుతున్న మైండ్ గేమ్‌ను పార్టీ పట్టించుకోదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గోదావరి జిల్లా భీమవరంలోని యూత్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన కూటమితో కలిసి పోటీ చేస్తామని, కూటమి పార్టీల మధ్య ఏదైనా సమస్య తలెత్తితే సమన్వయం చేసుకుంటూ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి తమ పార్టీ ఎజెండా, ఎన్డీఏ ఎజెండాకు అద్భుతమైన స్పందనలభిస్తోందనిమాధవ్ తెలిపారు. ఈనెల 14న విశాఖపట్నంలో భారీ బహిరంగ సభతో సారథ్యం యాత్ర ముగుస్తుందని, ఈసభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ముఖ్య అతిథిగాహాజరవుతారని ఆయన వెల్లడించారు. క్లిష్టమైన సమయంలో జీఎస్టీని సరళీకృతం చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరిందని ఆయన అన్నారు. అన్ని దేశాలలో ధరలు పెరుగుతుంటే భారతదేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలో ధరలు తగ్గిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

**- నిజాలు దాచి మాట్లాడుతున్న పేర్ని నాని -**వైసిపి నేత.మాజీ మంత్రి పేర్ని నాని దేవాలయాలపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. నిజాలను దాచిమాట్లాడటం సరికాదని,దేవాలయాల్లో అపచారాలు జరిగితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. వైసీపీ అవినీతిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, కూటమి ప్రభుత్వానికి కక్షసాధింపు ధోరణి లేదని ఆయన స్పష్టం చేశారు. పంచారామాలను యాత్రవ్యవస్థగా అభివృద్ధిచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మాధవ్ తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలను స్వదేశీ దర్శన్

- తరువాయి 2లో..

# కేంద్ర నిధులతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- దిశ సమావేశంలో అధికారులకు ఎంపి పుట్టా మహేష్ సూచన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కేంద్రం నుంచి విడుదలైన నిధులతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని అధికారులకు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్‌కుమార్ సూచించారు. శక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్,ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కేంద్ర నిధులతో జిల్లాలో చేపడుతున్నవివిధ ప్రాజెక్టుల పురోగతిని ప్రజాప్రతినిధులకుఅధికారులు వివరించారు. ఈసందర్భంగాఎంపి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం-ఏలూరు రోడ్డు అధ్వాన్నంగా ఉందని, అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఎంపీ కోరారు. ఈమార్గంలో కొత్త జాతీయ రహదారి ఏర్పాటుకు కేంద్రంతో మాట్లాడుతున్నట్లు ఎంపీ తెలిపారు. దెందులూరు రహదారి పనులు కూడా వెంటనే చేపట్టాలని అధికారులను ఎంపీ కోరారు. అదే విధంగా జిల్లాలో మంజూరైన ఆర్వోబి, అండర్ పాస్ పనులను డిశంబరు కల్లా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను ఆదేశించారు. ఆధునీకరించిన ఏలూరు రైల్వే స్టేషన్‌ను నవంబరు నెలలో ప్రారంభించేందుకు తేది ఖరారు చేయాలని సూచించారు.కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైనుకు సంబంధించి

- తరువాయి 2లో..

# వైద్యర్చుల కోసం రూ.7.50లక్షల ఎల్ఓసి


- చెక్కు అందజేసిన మంత్రి పార్థసారథి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి కొత్త ఈదర గ్రామానికి చెందిన గొప్పే రవి,పావని దంపతులకు ఇటీవల పుట్టిన కవల పిల్లల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి రూ.6లక్షల ఎల్ఓసి చెక్కు,యర్రా వెంకటేశ్వరరావుకి వైద్య ఖర్చుల కోసం రూ.1.5 ఎల్ఓసి చెక్కులను శుక్రవారం రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విజయవాడ క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు,కొత్త ఈదర ఎంపీటీసీ సభ్యులు బెక్కం వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# 'స్థానిక 'ఎన్నికలకు సిద్ధమవుతున్న నేతలు

- కీలక భూమిక పోషించనున్న యువకుడు, విద్యావేత్త, సంఘ సేవకులు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** వచ్చే ఏడాది జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుండే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు సిద్ధమవుతున్నారు. కొత్త తరం నాయకులు కూడా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అంతేకాకుండా పలువురు నాయకులు కూటమి వైపుచూస్తున్నారు.ముఖ్యంగా ప్రస్తుతం అధ్వానంగా మారిన జంగారెడ్డిగూడెం నగర పంచాయితీలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, పారిశుద్ధ్యం,డ్రైన్లు,రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఎంతో తపనతో ఉన్న విద్యావేత్త,యువ నాయకులు, సేవా తత్పరులు ఒకరు త్వరలోనే రాజకీయ రంగంలోకి రాబోతున్నట్టు సమాచారం.ప్రతిపక్ష పార్టీ ఆయన వైపు మొగ్గు చూపినా ఆయన సున్నితంగా తిరస్కరించినట్టు తెలిసింది.ఇప్పటికే తన సామాజిక వర్గంలోని పలువురు ముఖ్య నేతలతో సమాలోచనలు జరిపినట్టు సమాచారం. తెలుగుదేశం పార్టీలో ఆయనను చేర్చుకొని,నగర పంచాయతీకి సారథ్యం వహించేలా ఇప్పటినుండే అటు పార్టీ అధినాయకత్వం, ఇటు ఆ యువకుడి సామాజిక వర్గం నాయకులు సమా లోచనలు చేస్తున్నట్టు తెలిసింది. అధికార తెలుగుదేశం పార్టీలో చేరి జంగారెడ్డిగూడెం నగర పంచాయతీలో గతం కన్నా మెరుగైన అభివృద్ధిని చేసి చూపించాలని ప్రణాళికలు రూపొందించుకున్న ఆయన త్వరలోనే తన కార్యాచరణను పార్టీ అధినాయకత్వం వద్దకు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నట్టువార్తలువినిపిస్తున్నాయి.కాగాజంగారెడ్డిగూడెంలో ముఖ్య నాయకులకు చిరపరిచితులైన ఆ యువకుడి ప్రయత్నాలు ఫలింప జేసేందుకు కొందరు తెలుగుదేశం పార్టీ అధినాయకత్వంతో ఇప్పటికే చర్చించారని, ఆయన పార్టీలోకి వస్తే ఈ మెట్ట ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కూడా కృషి చేస్తారని కూడా భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ప్రతిపక్షం నుంచి కూడా అదే సామాజిక వర్గానికి చెందిన యువనేత బరిలో దిగుతారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తం మీద రానున్న రోజుల్లో,స్థానిక సంస్థల ఎన్నికల్లో జంగారెడ్డిగూడెం నగర పంచాయితీలో యువశక్తి ముందుకు రానున్నట్టు తెలుస్తోంది.

# సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు

- జెడ్పీ సిఈవో కి చైర్ పర్సన్ ఆదేశాలు
- గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచాలి
- స్టాండింగ్ కమిటీ సమావేశంలో జడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పరిషత్తు సిఇవో, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధికారులు,జిల్లా ప్రజా పరిషత్తు సభ్యులతో కలసి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ 1 వ,7 వ స్థాయి సంఘాల సమస్యలు, రెండవ విడతగా 2,3,4,5,6 స్థాయి సంఘాల సమావేశాల్లో ఆయా అంశాలపై సమీక్షంచారు. మొదటిగా వివిధ శాఖల అధికారులు జిల్లాలో మండలాల వారీగా మంజూరైన పనులు, ప్రగతి లో పనులు వాటి వివరాలు, ఇంకా జరగవలసి ఉన్న పనుల వివరాలను వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తడి చెత్త ,పొడి చెత్త వేరు చేసే ప్రక్రియకి సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగుల పనితీరు మరింత మెరుగుపడవలసిన అవసరం ఉందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుండి విడుదల విడుదల కావలసిన బకాయిలను వెంటనే రప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేర్చు తున్నారని అన్నారు. జిల్లా పరిషత్తు సమావేశాలకు ముఖ్యంగా ఆయా జిల్లాల నుండి అధికారులు హాజరు కాకపోవడంతో హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఈ సందర్భంగా సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీ సిఈవో ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి,ఉభయ జిల్లాల వివిధ శాఖల అధికారులు,పలువురు జెడ్పి టిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## వీరవల్లి వెంకటనారాయణ,మహాలక్ష్మి జ్ఞాపకార్థం కంచాలు,గ్లాసులు పంపిణీ



పెనుమంత్ర,మేజర్న్యూస్ : జుత్తిగ ఎలిమెంటరీ స్కూల్లో వీరవల్లి వెంకట నారాయణ మహాలక్ష్మిల జ్ఞాపకార్థం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కుమారులు జుత్తిగ సొసైటీ చైర్మన్ వీరవల్లి రాంబాబు, వీరవల్లి సత్యనారాయణ,వీరవల్లి నరసింహమూర్తి కుటుంబ సభ్యులు కంచాలు, గ్లాసులు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమ కొరకు కృషి చేస్తుందని మనవంతుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు గొలుగూరి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ నల్లమిల్లి నర్సిరెడ్డి మాజీ టిడిపి గ్రామ అధ్యక్షులు పులగం అమ్మిరెడ్డి ,స్కూల్ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయక చర్యలకు ప్రజలు బాసటగా నిలవాలి

### - టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే సహాయక , అభివృద్ధి , సంక్షేమానికి ప్రజలు బాచటగా నిలవాలని టిడిపి నియోజకవర్గం కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. నేపాల్ అల్లర్ల కారణంగా అక్కడ చిక్కుకున్న 215 మంది తెలుగు వారికి ఆహారం , నీరు , వసతి సౌకర్యాలు కల్పించి స్వస్థలాలకు చేర్చేందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలకు , ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని , గల్ఫ్ బాధితులను ఇదే తరహాలో ఆదుకున్న సంగతిని నరసింహారావు తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**కైకలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కైకలూరు తహసిల్దార్కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని ఆర్థిక బకాయిలు విడుదల చేయటంలో ఉద్యోగులకు సమయానుకూలంగా జరగాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంలో ఏమాత్రం బాధ్యత ఊహించటం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు సవరణలు గాని, కరువు భత్యం మంజూరు చేయటం లేదన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచి మూడు నెలలు గడిచాయి అయినా ఉద్యోగ. ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక వేతనాలను పెండింగ్లో ఉన్నవి పరిష్కరించడంలో చొరవ చూపాలని మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బండి రామకృష్ణ మృతి



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏఐఎస్ఎఫ్ మాజీనాయకులు,సిపిఐ సానుభూతి పరులు బండి రామకృష్ణ (63) అనారోగ్యంతో గురువారంరాత్రి హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందారు. రామకృష్ణ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు సోదరులు శుక్రవారం మధ్యాహ్నం ఏలూరు శాంతి నగర్లోని ఆయన నివాసగృహం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్,జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శ్రీనివాస డాంగే, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,సిపిఐ నాయకులు పుప్పాల కన్నబాబు ,యర్రా వెంకటేశ్వర్లు, బేత శంకర్రావు, పోలా భాస్కరరావు ,కర్రీ నాగేశ్వరరావు రామకృష్ణ భౌతిక కాయాన్ని దర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి రామకృష్ణ ఏఐఎస్ఎఫ్లో చురుకైన పాత్ర నిర్వహించే వారిని , 2003 వరకు సిపిఐ సభ్యుడిగా ఉంటూ సిపిఐ నిర్వహించే కార్యకలాపాలకు సహకారం అందించేవారని తెలిపారు.

# వైసిపితో బీజేపీకి ఎలాంటి చీకటి ఒప్పందాలు లేవు

మొదటిపేజి తరువాయి

పథకంలో అభివృద్ధి చేస్తామని చెప్పారు.కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కృషి వల్ల ఎన్.హెచ్ 165కు నిధులు మంజూరయ్యాయని, ఈ ప్రాజెక్టు గోదావరి జిల్లాల అభివృద్ధిలో ఒక "గేమ్ ఛేంజర్"గా నిలుస్తుందని మాధవ్ పేర్కొన్నారు. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్తగా పనిచేసిన మాధవ్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బోగిరెడ్డి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

మొదటిపేజి తరువాయి

బిపిఆర్ తయారు కాబోతున్న కారణంగా జంగారెడ్డిగూడెంలో స్టాప్ ఉండేలా ఎలైన్మెంట్ జాగ్రత్తగా చేయాలన్నారు. ఎంపి ల్యాడ్స్తో చేపట్టిన 65 వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ సమస్యవున్న ప్రాంతాల్లో కొత్తగా 175 సెల్ టవర్లు ఏర్పాటుకు ప్రతిపాధించామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఏర్పాటు చేసిన సెల్ టవర్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమ నేని ప్రభాకర్ మాట్లాడుతూ అనేక చోట్ల గత ప్రభు త్వంలో రోడ్లు,ఇతర పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు పనులు చేయడంలో జాప్యం చేస్తున్న విషయాన్ని సమావేశం దృష్టికి తీసుకొస్తూఈవిషయంపై అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు. వట్లూరు సిర్.సి.ఆర్. రెడ్డి కళాశాల వద్ద రైల్వేలైను వద్ద అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## గోదావరి కాలువలో గుర్తు తెలియని మృతదేహం



**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు మండలం సత్యనారాయణపురం గోదావరి కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి శుక్రవారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి చేతి పై సత్య అన్న పచ్చబొట్టు తప్ప అతని వద్ద ఏ వివరాలు లేవు. మృతుడు వయసు (40) ఉంటుందని అంచనా వేస్తున్నారు. వివరాలు తెలిసినవారు దెందులూరు పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## మూడేళ్ల క్రితం తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత



**ఏలూరు,మేజర్న్యూస్ :** హైదరాబాద్కు చెందిన 11 ఏళ్ల బాలుడు మూడేళ్ల క్రితం ఇంటి నుండి పారిపోయి గుంటూరు రైల్వే స్టేషన్లో చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు దొరికాడు. వారు బాలుడిని ఏలూరు శనివారపు పేట బాలుర వసతిగృహం అధికారులకు అప్పగించారు. అప్పటినుండి శనివారపు పేట హోమ్ లో అతను ఉంటున్నాడు. ఆపరేషన్ ట్రేస్ లో భాగంగా బాలుడు ఇబ్రహీం ను అతని తల్లిదండ్రులైన అక్రమ్,ఆశ బేగం లకు, ఏ ఎస్ పి నక్క సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్ ,సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అప్పగించారు. బాలుడు తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూ వివాదాలలో ఏమి జరిగినా అధికారులదే బాధ్యత





**– ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** భూ వివాదాలలో ఏమి జరిగినా కర్త కర్మ క్రియ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పి నారాయణపురం రెవెన్యూ పరిధిలో భూ వివాద విషయమై శుక్రవారం జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద స్థానిక గిరిజనులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మడకం వెంకటేశ్వరావు మాట్లాడుతూ వివాదంలో ఉన్న భూములకు స్థానిక గిరిజనులకు హైకోర్టు ఆర్డర్ ఉండి భూమి పన్ను చెల్లిస్తూ 24 సంవత్సరాలు నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనపాధి పొందుతున్నామని తెలిపారు. తాము ఆ భూములలో వ్యవసాయం చేస్తున్న విషయం స్థానిక రెవెన్యూ అధికారులకు తెలుసునని అన్నారు. పి అంకంపాలెం పంచాయతీ పి నారాయణపురం రెవిన్యూ పరిధిలో సుమారు 400 ఎకరాలు ఎల్ టి ఆర్ భూమి, 100 ఎకరాలు గయాల భూమికి 150 మంది గిరిజనులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గుట్టుచప్పుడుగా అధికారులు 2012 సంవత్సరంలో నిర్వాసితులకు ఈ భూములు అప్పగించారని అన్నారు. అప్పటినుండి పోరాటాలు చేస్తున్నామని పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. పి అంకంపాలెం పంచాయతీకి చెందిన గిరిజన నాయకుడు నిర్వాసితులను అడ్డం పెట్టుకొని భూములు పై దౌర్జన్యం చేస్తున్నారని తమ భూములకు రక్షణ కల్పించాలని కోరారు. ఆ భూములలో వివాదం సృష్టిస్తున్న వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం డిప్యూటీ తాసిల్దార్ పెద్దిరాజుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుంజా ప్రసాదు ,పోడియం రమేష్, కనితి ధనలక్ష్మి, కుంజాభద్రమ్మ ,బరగడ బుచ్చమ్మ, కుంజ రామలక్ష్మి, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వం తీసుకొని మృతి చెందిన వారికి బిమా చెక్ అందజేత



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** జనసైనికుల కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట రవి పేర్కొన్నారు. మండలంలో పరింపూడి గ్రామానికి చెందిన పెద్ద మళ్ళ. వీర వెంకట సత్యనారాయణ ఇటీవల కాలంలో మృతి చెందడంతో క్రియాశీలక సభ్యత్వం పొందిన అతని కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వ 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను శుక్రవారం మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి ప్రత్యేక బృందం వచ్చి ఐదు లక్షల రూపాయల చెక్కును జనసేన నాయకులతో కార్యకర్తలతో కలిసి మృతి చెందిన సత్యనారాయణ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జన జనసేన క్రియాశీలక సభ్యత్వ లు పొందిన జనసైనికులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు, జిల్లా జనసేన పార్టీ నాయకులకు, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, సరిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాడేపల్లి గోపి, ఏపూరి సతీష్, చెప్పుల మధుబాబు,చోడి పిండి సుబ్రహ్మణ్యం, సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీను, మేడిన కన్నయ్య, చవ్వా రాము, మందపాటి రామకృష్ణ, పడిందల నాని, నక్క బాబి, కొడపాక పాండు, అబ్బా దాసుల వేణు, మెట్ట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. టిడిపి నాయకుడు సబ్నివీసు కృష్ణమోహన్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలహితం కోరే పురోహితుల సంక్షేమం అందరి బాధ్యత అని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. డైరెక్టర్‌గా ఎన్నికైన కృష్ణమోహన్‌ను అభినందించారు. బ్రాహ్మణుల అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేయాలని కోరారు.

# ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వాలి





**– మండల పరిషత్ సమావేశంలో సభ్యులు ఆవేదన**

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎంపీటీసీల గౌరవ వేతనం అందజేయాలని జడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ తోపాటు పలువురు ఎంపీటీసీలు కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మైలా బత్తుల సోనీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఎంపీటీసీలు నక్క లక్ష్మీనారాయణ, హరికృష్ణ, రామకృష్ణ, పులపర్తి రాంబాబు,సత్యనారాయణ తదితరులు తమకు గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు. సభ్యులు అడిగిన విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తానని ఎంపీడీవో వీరభద్రరావు తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు,వ్యవసాయ శాఖ ఏవోజోశీల,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లోకేష్,ఇరిగేషన్, డ్రైనేజ్, మెడికల్,విద్యుత్, వెలుగు ఏపీఎం నాగభూషణ నాయుడు తదితరులు గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈసమావేశంలో సర్పంచులు బందెల భారతి,తాడి సత్యనారాయణ,దొండపాటి వెంకట్, పులపర్తి భ్రమరాంబ, కుటుంబరావు, ఈద సురేష్ బాబు,ఎంపీటీసీలు పత్తి లక్ష్మీ సంపూర్ణ, చిన్నం వెంకట్రావు, బల్ల లక్ష్మీ తదితరులు వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో వాటర్ డిస్టిబ్యూటరీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు గుబ్బల మారాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంఈఓ పుష్పరాజ్యం, ఈఓపిఆర్డి నాగేంద్ర కుమార్, పలువురు సెక్రటరీలు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో సహాయపడుతుందని ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుందని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు. మండలంలోని సిహెచ్ పోతే పల్లి గ్రామానికి చెందిన నిట్ట సుబ్బారావు వైద్య ఖర్చుల నిమిత్తం, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 4లక్షల రూపాయల ఎల్ఓసి, నీ గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు శుక్రవారం ఉదయం నల్లజర్ల శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయం నందు నిట్ట సుబ్బారావు భార్యకు, అందజేశారు. ఈ సందర్భంగా మద్దిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుంటుందని, మన గోపాలపురం నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి వైద్య ఖర్చులకు ఇబ్బంది లేకుండా,తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అంద జేయడం జరుగుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, జడ్పిటిసి శామ్యూల్, తిరుమలంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, సిహెచ్ పోతేపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గాజుల గణేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో నియోజకవర్గం అభివృద్ధి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ముత్యాలమ్మ అమ్మవారి దసరా మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయంలో సంప్రదాయ బద్ధంగా జరిగే దసరా ఉత్సవాలలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆలయ ఈవో హరే రామ్ ప్రసాద్, అన్నమనేడి భవాని రాజు అన్నమనేడి శ్రీనివాసరావు కైరం నాగ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామలక్ష్మి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలి

**– పొలిట్ బ్యూరో సభ్యురాలుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



**భీమవరం,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామ లక్ష్మి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం వారి నివాసంలో నిర్వహించారు. భీమవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయ కుల సమక్షంలో టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో సీతారామ లక్ష్మి పుట్టినరోజు కేకును కట్ చేశారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆరోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపు కోవాలన్నారు.

సీతారామలక్ష్మి అంకుతటిత దీక్షతో పని చేస్తారని,వారి సేవలను గుర్తించి టిడిపి అధినేత చంద్రబాబు రాజ్యసభ సభ్యురాలుగా, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జిగా పోలిట్ బ్యూరో సభ్యురాలుగా అనేక పదవి బాధ్యతలు అప్పగించి వారికి తగిన గుర్తింపును ఇచ్చారని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులకు చేరుకోవాలన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై అభిప్రాయ సేకరణ





– పారిశుధ్య సిబ్బందిపై విప్ నాయకర్ ఆగ్రహం
– పలుచోట్ల అధికారులపై మండిపాటు

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఏడాదిన్నరగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు తదితర కార్యక్రమాలపై నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ క్షేత్రస్థాయి పర్యటన ప్రారంభించారు. శుక్రవారం పట్టణంలోని 1,2,3,4 వార్డులలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకుంటూ వార్డులలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు తీరు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగారు. అనేక చోట్ల డ్రైన్లు, విద్యుత్ సమస్యలు, శానిటేషన్, తదితర అవసరాలు తీర్చవలసినదిగా నాయకర్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులను పిలిచి వెంటనే సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈరోజు చెప్పిన సమస్య మరొకసారి నా దృష్టికి రాకూడదని అధికారులకు తెలిపారు. గత ప్రభుత్వం కంటే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మెరుగైన పాలన అందిస్తున్నామని ఆయన తెలిపారు. పలుచోట్ల పెద్ద ఎత్తున చేరిన ప్రజలను ఉద్దేశించి నాయకర్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి. సాధ్యమైనంత మేర పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక రెండవ వార్డ్ లో శానిటేషన్ సరిగ్గా లేకపోవడంతో సంబంధిత శాఖ అధికారులపై మండిపడ్డారు. ఉదయం నుండి ఇప్పటివరకు శానిటేషన్ పనులు చేయకుండాఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్యని పిలిచి మెమోలు జారీ చేయవలసిందిగా ఆదేశించారు. మరొకసారి ఇటువంటి సమస్యలు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాయకర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్, ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, ఇతర కౌన్సిలర్లతోపాటు బందెల రవీంద్ర, ఆకేన చంద్రశేఖర్, శంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, పొన్నాల నాగబాబు, తిరుమని శశిదేవి, కోటిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ స్పందనకు మారుపేరు నారా లోకేష్

– నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని తీసుకువచ్చిన మంత్రి
– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ వెల్లడి



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** నేపాల్ అల్లర్లలో జరుగుతున్న మారణ హోమంలో చిక్కుకున్న తెలుగు ప్రజలను స్వస్థలానికి చేర్చించేందుకు విద్య శాఖ మంత్రి లోకేష్ కృషి చేశారని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన చేశారు. మంత్రి నారా లోకేష్ అనంతపురం నుండి టూర్ షెడ్యూల్ను రద్దు చేసుకుని ఆగ మేఘాల మీద అమరావతికి చేరుకుని నేపాల్ లోనే తెలుగువారికి సహాయక చర్యలు అందించడం లో నిమగ్నమయ్యారు. నారా లోకేష్ మానవీయ స్పందనకు మారుపేరు అన్నారు. తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారికి సహాయక చర్యలు చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని నిరూపించారన్నారు. రియల్ టైం గవర్నన్స్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చి సహాయక చర్యలు వేగవంతం చేశారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 మంది తెలుగు ప్రజలకు వారితో నారా లోకేష్ మాట్లాడి మనోధైర్యాన్ని నింపి సమయస్ఫూర్తితో వ్యవహరించడం అభినందనీయమన్నారు ఢిల్లీ ఏపీ భవన్‌లో అత్యవసర హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం చిక్కుపోయిన ప్రజలకు ఆహారము నీరు వసతులు కల్పించడంలో మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు.

# బిజెపి శోభాయాత్రకు భారీ స్పందన





– వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
– పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,కేంద్ర మంత్రి వర్మ,ఎంపి 'పాకా'

**భీమవరం,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నాయకత్వంలో చేపట్టిన సారథ్యం యాత్ర భీమవరంలో ఉత్సాహంగా సాగింది. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈ భారీ శోభాయాత్రను భీమవరం మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు, నాయకులతో రోడ్లన్నీ జనసంద్రమయ్యాయి. భారీ బీజేపీ జెండాలను చేతబట్టుకొని కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ శోభాయాత్ర ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్, వెంకటరామ థియేటర్ రోడ్డు, ప్రకాశం చౌక్ మీదుగా ముందుకు సాగింది. ప్రకాశం చౌక్ సెంటర్‌లో బీజేపీ స్థూపాన్ని రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం జోడెడ్ల బండిపై మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శోభాయాత్రలో పాల్గొన్నారు. బొంబాయి స్వీట్స్ సెంటర్ మీదుగా ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్ వరకు ఈ యాత్ర కొనసాగింది. యాత్ర సాగినంతసేపు స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పలు సెంటర్లలో మహిళలు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు హారతులిచ్చి స్వాగతం పలికారు. సుమారు ఆరు వేల మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారని, ప్రజల అపూర్వ స్పందన భీమవరంలో పార్టీకి కొత్త శక్తిని, నూతన ఉత్సాహాన్ని ఇచ్చిందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. ఈ శోభాయాత్రలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బోగిరెడ్డి ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు నార్ని తాతాజీ,ముళ్ళపూడి రేణుక, కోడూరు లక్ష్మీనారాయణ, పేరిచర్ల సుభాష్ రాజు, అల్లూరి దుర్గరాజు, కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సిపిఎం పెద్దిరాజు



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలను మరింత పెంచే స్మార్ట్ మీటర్లను ప్రజలంతా తిరస్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో ఆ పార్టీ సభ్యులకు జరిగిన మండల స్థాయి శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజలపై మోయలేని భారాన్ని వేసారని అన్నారు. ఇప్పటికే ఇంధన సర్దుబాటు చార్జీలు,ట్రూ అప్ చార్జీల పేరుతో 15,485 కోట్ల మేర విద్యుత్ బిల్లులు పెంచారని విమర్శించారు.మరల స్మార్ట్ మీటర్లు బిగించి విద్యుత్ చార్జీలు మరింత పెంచే ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు,వృత్తిదారులు, వ్యవసాయ కార్మికుల ఆదాయాలను రోజు రోజుకి తగ్గుతున్నాయని బ్రతకడం కోసం అప్పులు చేయవలసిన దుస్థితి దాపురించిందని అన్నారు.ఈ శిక్షణా తరగతులకు సిపిఎం మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు గుబ్బల నాగేశ్వరరావు, బొక్క శ్రీనివాసరావు, కడలి నాగరాజు, సట్టేటి సుబ్రహ్మణ్యం, పిల్లి కామేశ్వరరావు,గుత్తుల శ్రీరామ చంద్రుడు, యాంద్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సరిపడా అందించాలి

: సిపిఎం నేత యర్రంశెట్టి



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** రైతులకు యూరియా సరి పడా అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో జరిగిన సీపీఎం ముఖ్యకార్యకర్తలు సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ మండలంలోని రైతులకు యూరియా సరిగా అందక, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట ఎదుగుదలకు అవసరమైన యూరియా లేకపోవడంతో రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. వెంటనే సమస్య పరిష్కరించి రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బుయ్యన శ్రీను,యర్రం సాయికిరణ్, పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం కోసం 24/7 సెంటర్ పని చేస్తుంది

– ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అంగర కృష్ణ కుమారి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మహిళా అభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం కోసం 24/7 సెంటర్ పని చేస్తుందని ఐసిడి ఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అంగర కృష్ణ కుమారి అన్నారు.శుక్రవారం ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద జరిగిన మిషన్ శక్తి సంకల్ప ప్రోగ్రాం ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 నుండి వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, నిర్వహించడం జరిగిందన్నారు. పోష్ ఆక్ట్, ఫోక్సో చట్టం,లింగ వివక్షత,బేటి బచావో బేటి పడావో, లైంగిక, పునరుత్పత్తి,పని ప్రదేశాలలో లైంగిక వేధింపులపై చట్టపరమైన న్యాయ సలహాలను మహిళా అక్షరాస్యత మానసిక నైపుణ్యత ఉన్నత విద్య వృత్తి శిక్షణ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలను సాధికార పరచడం గురించి వక్తలు వివరించారు. సెంట్రల్ డెస్క్ ప్రతినిధి సి. హెచ్. ధన లక్ష్మి, కోఆర్డినేటర్ వెంకట్, ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు.ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కాపాడటంలో కేంద్ర మంత్రి వర్మ కీలక పాత్ర





- వైసిపి నేత పేర్ని నాని అవాకులు చవాకులు - తస్మాత్ జాగ్రత్త
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్
- భారతీయ జనతా పార్టీలో కార్యకర్తల హవా : కేంద్ర మంత్రి వర్మ

**భీమవరం,మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం 11,400 కోట్లు నిధులు కేంద్రం మంజూరు చేయడంలో కేంద్ర శ్రీనివాస వర్మ కృషి అభినందనీయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన పశ్చిమగోదావరి జిల్లా బిజెపి కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా మాధవ్ పాల్గొని ప్రసంగించారు. కాకినాడ నర్సాపురం రైల్వే లైన్ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఎన్హెచ్ 165, ఎన్ హెచ్ 216 అనుసంధానం గోదావరి జిల్లాల అభివృద్ధిలో కీలకం కానుందని అన్నారు. 165 పూర్తి చేయడానికి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రత్యేకంగా దృష్టి పెట్టి 3200 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేయించారని అన్నారు.ఆక్వా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో టారీఫ్ నుండి ఆక్వా రైతులను ఆదుకోవడానికి 20 దేశాల్లో ప్రత్యమ్నాయ మార్కెట్ సౌకర్యాలను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కడప నుంచి ప్రారంభించిన సారథ్యం యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతూ భీమవరంలో 25వ యాత్రగా చేయటం జరిగిందన్నారు. ఈనెల 14న విశాఖలో తొలి విడత సారథ్యం యాత్ర ముగింపు సందర్భంగా జరిగే భారీ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరవుతారని తెలిపారు. వైసిపి నేత పేర్ని నాని అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని తస్మాత్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రథాలు దగ్ధం,దేవాలయాలు పై దాడులు ఇవన్నీ కుట్ర పూరితంగా నే వైసిపీ ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు. బిజెపి ప్రశ్నిస్తే వైసిపీ ఉలిక్కి పడి అవాకులు చవాకులు వెళుతున్నారని మాధవ్ హెచ్చరించారు.నరసాపురం వందే భారత్ రైలు సాధించినందుకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కృషిని ఆయన కొనియాడారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ మాధవ్ నాయకత్వంలో పార్టీ బలోపేటానికి కృషి చేస్తామని,మాధవ్ తండ్రి తనకు రాజకీయ గురువు అని అన్నారు. భారతీయ జనతా పార్టీలో కార్యకర్తల హవా ప్రారంభమైందని అందుకు ఉదాహరణ పివిఎన్ మాధవ్ రాష్ట్ర అధ్యక్షులుగా అవ్వడం, తనను కేంద్రమంత్రిగా, సీనియర్ కార్యకర్త పాకా సత్యనారాయణ రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్సీగా సోము వీర్రాజు వంటి వారిని ఎంపిక బట్టి తెలుస్తుంది అన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి,రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక,నార్ని తాతాజీ,పేరిచర్ల సుభాష్ రాజు, కలిదిండి వినోద్ వర్మ,తోట గంగరాజు, జిల్లాకు చెందిన రాష్ట్ర,జిల్లా స్థాయి పదాధికారులు,వివిధ మండలాధ్యక్షులు, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి - న్యాయమూర్తి వాసంతి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**పట్టణంలోని అన్ని కోర్టులలోశనివారం జరగ నున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవా లని, న్యాయవాదులు, పోలీస్ అధికారులు సహకరించవ లసినదిగా నర్సాపురం మండలన్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, 10వఅధనపు జిల్లా న్యాయమూర్తి ఎ వాసంతి కోరారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన అన్ని క్రిమినల్ కేసులు,ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహన ప్రమాద భీమాకు సంభంధించిన కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు ఉభయ కక్షిదారులను సమన్వయ పరిచి రాజీ చేయబడునని,బ్యాంక్, బి.ఎస్.ఎన్. ఎల్‌కు సంభంధించిన ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. వర్చ్యువల్‌గా కూడా కేసులను రాజీ చేసుకొనే వెసులుబాటు ఈ జాతీయ లోక్అదాలత్ ద్వారాఉన్నదని న్యాయమూర్తి తెలిపారు.

# 24న నూజివీడులో రూ.25 లక్షల విలువైన వృక్షాలకు వేలం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నూజివీడులోని కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గుర్తించిన స్థలంలో 25 లక్షల రూపాయలకు పైగా విలువైన వృక్షాలకు ఈనెల 24వ తేదీ ఉదయం 10.30 ని.ల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్థలంలో 52 టేకు వృక్షాలు, 82 కొబ్బరి చెట్లు,5 వేప చెట్లు ఉన్నాయని,ఆసక్తి గల వ్యక్తులు వేలంలో పాల్గొనవచ్చన్నారు. వేలంనకు సంబందించి న వివరాలు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నోటీసు బోర్డు లో ప్రదర్శించడం జరిగిందని, కార్యాలయంలో అడిగి తెలుసుకోవచ్చని సబ్ కలెక్టర్ తెలియజేసారు.

# ఆయుధ డిపో ఏర్పాటుపై నౌకాదళ అధికారులతో సమావేశం

- ఎంపీ మహేష్,కలెక్టర్ వెట్రి సెల్వి,జేసి ధాత్రిరెడ్డి,ఎమ్మెల్యే బాలరాజు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నేవీ అధికారులతో సమావేశం జరిగింది. సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, నేవీ అధికారులు యుగంధర్ రెడ్డి, ఆదిత్యరంజన్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కోసం జీలుగుమిల్లి ప్రాంతంలో స్థల పరిశీలన కూడా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రాజెక్టు పురోగతిపై నౌకాదళ అధికారులను స్థానికులకు ఉద్యోగ కల్పన, ఆర్ అండ్ ఆర్ తదితర పలు అంశాలపై ఆరాతీశారు. ఈసందర్భంగా నేవీ అధికారులు మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్రాంతంలో 3 గ్రామాల పరిధిలో 1166 ఎకరాలు గుర్తించామని, భూసేకరణ పూర్తయితే త్వరలోనే పనులు మొదలుపెడతామని, 10 ఏళ్లలో ఇది పూర్తి అవుతుందని సమాధానం ఇచ్చారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ఎంపీ,ఎమ్మెల్యే గతంలో పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ సమయంలో వచ్చిన ఇబ్బందులను నేవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆయుధ డిపోకు సంబంధించి నౌకాదళం నిర్వహించే కార్యకలాపాలను ఆరా తీశారు. సంబంధిత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పూర్తి వివరాలను గ్రామస్థులకు కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ పరిధిలో పోలవరం సమీపంలో ఇటువంటి భారీ ప్రాజెక్ట్ రావడం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు.ఎంపి కృషివల్లే ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతానికి వచ్చిందని అందుకు ఎంపి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని బాలరాజు చెప్పారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిపివో కె. అనురాధ, ఐటిడిఏ పివో రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరిమిల్లిపై మాజీ మంత్రి కారుమూరి వ్యాఖ్యలు సమర్థనీయం



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అవినీతిపరుడంటూ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు తమ పార్టీ సభ్యులంత ఏకీభవిస్తున్నామని వైస్సార్ సీపీ నాయకులు గుడిమెట్ల సాయిబాబారెడ్డి అన్నారు. రాధాకృష్ణ కోట్లాది రూపాయిల అవినీతికి పాల్పడ్డారనటానికి ఎటువంటి సందేహం లేదని తేల్చిచెప్పారు.కారుమూరి కీ తమ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. ఆరోపణలు చేసేటప్పుడు దానిలో నిజం లేకుండా ఎవరు మాట్లాదరని నిజం ఎప్పటికైనా ప్రజలకు తెలుస్తుందని అన్నారు. దీనికి కూటమి నాయకులు అర్ధం పర్థం లేనివిధంగా స్పందించడం సిగ్గుచేటన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ దొమ్మేటి సుధాకర్ కారుమూరి దగ్గర రాధాకృష్ణ అవినీతి చేసారని ఆధారాలు ఉంటే చర్చలకు రావాలని అన్నారన్నారు.మీరు ఎప్పుడు చర్చలకు రమ్మంటే అప్పుడు రావడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.మాజీ మంత్రిపై నాలుగు సంవత్సరాలు టిడిఆర్ బ్రాండ్ల స్కామ్ అని అవినీతికి పాల్పడ్డారని అనేక ఆరోపణలు చేసారు దానికి సంబంధించి ఏమైనా ఆధారాలు కూటమి వద్ద ఉన్నాయా అని ప్రశ్నించారు. ఉంటే ఇప్పటివరకు నిరూపించుకోలేని నాయకులు కారుమూరిని విమర్శించడం తగదన్నారు. తణుకు, ఇరగవరం,అత్తిలి మండలాల్లో అవినీతి కోసం మాట్లాడారు వీటన్నిటి ఆధారాలు తీసుకుని మీరు రండి మేము చేసిన ఆరోపణలతో ఎక్కడికి రమ్మంటే అక్కడికి మీ అవినీతి ఆధారాలతో చర్చలకు వస్తామని అన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండవల్లి జానకి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలి



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :**రైతులందరు మంచి అవగాహనతో ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయధికారి వై.రాఘవేంద్రరావు అన్నారు. మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో ఎలుకల నివారణపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి చేను పిలక దశలో ఎలుకల బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో ఎలుకలను నిర్మూలించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు ఈ నివారణ చర్యల్లో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో ఒకేసారి ఎలుకల నివారణకు బ్రోమోదయాలిన్ మందును బియ్యపురజను, లేదా నూకలు కలిపి చిన్న ప్యాకింగ్ చేయాలన్నారు. వాటిని ఎలుకల రంధ్రాలు గుర్తించి ఆ రంధ్రాలు ముందు వేయటాం వలన అవి వాటిని ఆహారంగా తీసుకుని చనిపోతాయని చెప్పారు.

## ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై కేసు కొట్టివేత



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై గతంలో భీమడోలు కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను ఏలూరు జిల్లా న్యాయస్థానం కొట్టి వేస్తూ తీర్పునిచ్చింది. 2011లో చింతమనేని ప్రభాకర్ ఒక సభలో అప్పటి మంత్రి వట్టి వసంత కుమార్‌పై దాడిచేశారనిఆయన గన్మెన్ దెందులూరు పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదుచేశారు. ఈకేసులో భీమడోలు న్యాయమూర్తి పూర్వాపరాలు పరిశీలించిన తర్వాతఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు అప్పుడు రెండేళ్ల శిక్ష విధించారు.అయితే చింతమనేని ప్రభాకర్ ఈ తీర్పును సవాల్ చేస్తూ ఏలూరు జిల్లా కోర్టులో తిరిగి పిటిషన్ దాఖలు చేశారు. పూర్వాపరాలు పరిశీలించిన జిల్లా న్యాయమూర్తిఈ కేసులో చింతమనేని ప్రభాకర్ కు విధించిన శిక్షణ రద్దు చేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు.

# పలు సేవా కార్యక్రమాల్లో రోటరీ గవర్నర్ కళ్యాణ చక్రవర్తి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక రోటరీ క్లబ్ ను డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ఎల్లూరి కళ్యాణ చక్రవర్తి శుక్రవారంసందర్శించారు. ఈ సందర్భంగా రోటరీ నమస్తే చిహ్నం నుండి రోటరీ క్లబ్ సేవాఅభివృద్ధి కార్యక్రమాలు ప్రచార ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంబర్ మన్నార్ స్వామివారి దర్శనం, అంజుమన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరమును డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు చేస్తున్న విశిష్టమైన సేవలును అభినందించారు. ఈ శిబిరంలో పట్టణ ప్రజలు, వృద్ధులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనికంటి పరీక్షలు,చికిత్సలను పొందారు. 150 మందికి కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా అందించారు. 20 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించినారు. సేవా కార్యక్రమంలో భాగంగా లెప్రసీ హాస్పిటల్ నందు పిల్లలు ఆడుకునేందుకు స్పోర్ట్స్ కిట్,బిస్కెట్స్ పండ్లు పంపిణీ చేశారు.సంజూస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ నందు మొక్క నాటుట ఒక స్టూడెంట్ స్కాలర్షిప్ ఇవ్వటం ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ గవర్నర్ సత్యవతి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బాబి,పోలియో చైర్ పార్ధసారథి అతిథులుగా పాల్గొన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి మురళీధర్ సహకారం అందించారని రోటరీక్లబ్ ప్రెసిడెంట్ ఆత్మూరి రమ తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిఐఈ తోట శ్రీనివాస్ బాబు,సెక్రటరీ కె జేఎస్ ఎల్ కుమారి,ట్రెజరర్ వి.సమత కెనడీ, మేజర్ డోనర్ రాంకుమార్, బ్రహ్మాజీ, ,సలాది రామారావు, ధవేజీ,విజయకుమార్, తోట శ్రీధర్ ఆకుల రవి బాలు, కె.వి కుమార్, బ్రహ్మాజీ, కుమార్,రోటరీ సభ్యులు,పట్టణ ప్రముఖులు తదితరులుపాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వాడకంపై అవగాహన సమావేశాలు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** నరసాపురం సబ్ డివిజన్ పరిధిలో మండలంలోని రుస్తుంబాధ, మొగల్తూరు మండలం మొగల్తూరు, ఎలమంచిలి మండలం కంభట్ల పాలెం గ్రామాల్లో రసాయనిక ఎరువులు తగ్గించి నానో యూరియా నానో డి.ఏ.పి బయో ఫెర్టిలైజర్స్ ఉపయోగించి పంటలు పండించు విధానమును రైతులకు తెలియజేస్తూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. శుక్రవారం జరిగినఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించుటకు వివిధ ఎరువుల,యూరియా తగ్గించుకొని నానో యూరియా, నానో డీ.ఏ.పీ.,బయో ఫెర్టిలైజర్ వాడకంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నరసాపురంసహాయ వ్యవసాయ సంచాలకులు పి వి విఎన్ఎస్ పి ప్రసాద్,మండల వ్యవసాయ అధికారులు ఎస్ అబ్దుల్ రహీం,అడబాల జ్యోషిల ,దుంగ బాల త్రిపుర సుందరి, ఏఈఓ రాజశేఖర్,హారిక, నిహారిక , ఎ.పీ.ఎస్.ఓ.పి.సీ.ఎ ఎక్స్టర్నల్ ఎవల్యూటర్ పవన్ కుమార్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** దీర్ఘ కాలంగా ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏ.పి.టీ.ఎఫ్. చేపట్టిన నిరసన వారం లో రెండోరోజు కార్యక్రమం శుక్రవారం ఇక్కడ జరిగింది.ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియచేసి,డిప్యూటీ తహసీల్దార్ కే.ఏలియమ్మ కు మెమోరాండం ఇచ్చి, ప్రభుత్వప్రధానకార్యదర్శి వారికి పంపించవలసిదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. ఎన్. వి. ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.రాంబాబు,జిల్లా కార్యదర్శి చింతపల్లి సత్యనారాయణ, పెనుమంట్ర అధ్యక్షులు కొనకళ్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శి చదువుల వెంకట నరేంద్ర,బి.నాగబాబు, జె.నాగరాజు,బి. కమలాకర్.కె.శివ కుమార్, సీనియర్ నాయకులు పిల్లి పెద్దిరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహనకు 5కె మారథాన్ రెడ్ రన్





**– తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక వట్లూరు సర్.సి.ఆర్. రెడ్డి మహిళా కళాశాల నుండి శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ 2025–26, ఐఇసి మారథాన్ – 5 కె రెడ్ రన్ ర్యాలీని, ఎర్ర బెలూన్లు ఎగురవేసి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పి.జె.అమృతం, సెట్ వేల్ సిఇవో కె.యస్. ప్రభాకర రావులు సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ జిల్లా కలెక్టరేటు వద్ద గల ఇండోరు స్టేడియం వరకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం మాట్లాడుతూ నివారణ ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని సమాజం నుంచి తరిమివేయగలమన్నారు. జిల్లాలో హెచ్ఐవి కేసులు పెరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడానికి, యువతకు ఈ వ్యాధి నివారణపై అవగాహన కలిగించడానికి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మద్దతుగా నిలవడానికి మారథాన్ 5 కే రెడ్ రన్‌ను నిర్వహించామని తెలిపారు.హెచ్ఐవి సంబంధిత సమాచారం కోసం జాతీయ హెల్ప్ లైను నెంబరు 1097 ను సంప్రదించాలని కోరారు. సెట్ వేల్ సిఇవో కె.యస్. ప్రభాకర రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి, ఎయిడ్స్ ,దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ర్యాలీలో ఆర్ ఐవో ప్రభాకర్, దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజరు జి .ఆదిలింగం.దిశ క్లినికల్ సర్వ్యేలెన్స్ ఆఫీసరు హరినాథ్ కుమార్, ప్రోగ్రామ్ అసిస్టెంటు,గణాం కాధికారి సామర్ల విజయలక్ష్మి, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, రెడీక్రాస్ నర్సింగు విద్యార్థులు,యన్జీవో సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల అల్లు వెంకట సత్యనారాయణ మున్సిపల్ హైస్కూల్ నందు ముందస్తు హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గోపి కృష్ణ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ నెల 14 జాతీయ భాష హిందీ దినోత్సవం జరుపుకుంటారనీ. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని. విద్యార్థులు వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సీనియర్ హిందీ ఉపాధ్యాయులు సలాది సత్యవతి, ఇళ్ళ శ్రీలక్ష్మిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గోపీకృష్ణ, స్టాఫ్ సెక్రటరీ పి.రాంజీ, హిందీ టీచర్ వి. కుమారి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిపిడిపిపై శిక్షణా తరగతులు




**కుకునూరు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు ఏఎన్ఎం లకు మహిళ పోలీస్ సిబ్బందికి జిపిడిపిపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఆర్సి జిల్లా అధికారి ప్రసంగ రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ప్రజలు అభివృద్ధి చెందాలంటే సుస్థిర అభి వృద్ధి లక్ష్యాలు సక్రమంగా అభివృద్ధి చెందినట్లయితే ప్రజలందరూ అభివృద్ధి చెందుతారనిఅందుకు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ వాసు సాయిబాబా అజయ్ కిరణ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక లాంటివారు

**– ఎంపీ పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మారాజు**



**భీమడోలు,మేజర్ న్యూస్ :**ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలులో కీర్తిశేషులు పుప్పాల సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 31వ గురుపూజోత్సవ వేడుకల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక లాంటివారు. వారు కేవలం పాఠాలు చెప్పే వారు కాదు, మంచి మనిషిగా మారడానికి మార్గం చూపించే దీపం వంటి వారు గురువులన్నారు. తనకు విద్య నేర్పిన గురువుల వల్లే తాను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానన్నారు. తాను చిన్నప్పటి నుంచీ తల్లిదండ్రుల కంటే గురువుల వద్దే ఎక్కువ సమయం గడిపానని, జీవితంలో మనం సాధించేది గురువులు వేసిన బలమైన పునాది వల్లే అన్నారు. అటువంటి గురువులకు సన్మానం చేసే అవకాశం కలగడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కార్యాక్రమంలో పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కూటమికి చెందిన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# డ్రైన్లు పంట కాలవలు ప్రక్షాళన పనితీరు బేస్






**శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్**

**కైకలూరు, మేజర్ న్యూస్**, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, ఈరోజు ఇరిగేషన్ ఈఈ ఆంజనేయ ప్రసాద్,డ్రైనేజీ ఈ ఈ కిరణ్ బాబుతో కలిసి కైకలూరు ఎండిఓ కార్యాలయం నందు నీటి సంఘం ప్రెసిడెంట్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు,డ్రైనేజి,ఇరిగేషన్ అధికారుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు డ్రైన్లు,పంట కాలువల ప్రక్షాళన పని తీరులో డబ్ల్యుయుఏలు,డిసి లు,అధికారులు చూపిన చొరవను ప్రశంసించారు. నియోజకవర్గం లోని ప్రతి డ్రైన్ లో కిక్కస, చెత్త తూడు లేకుండా నీటి ప్రవాహలతో కళకళలాడుతున్నాయి అని తెలిపారు. డ్రైన్ల ప్రక్షాళన పనులు జరగటం వలన ఇప్పటి వరకు ఒక్క గ్రామం కూడా ముంపుకు గురికాలేదు అని తెలిపారు. పోలరాజ్, క్యాంప్బెల్ పంట కాలువల పై అవసరమైన పూడిక తీత పనులు అవసరమైన రీచ్లలో చేయించటం జరుగుతుంది. మన మంచినీటి చెరువులకు చేరే నీరు ప్రవహించే పంట కాల్వల్లో ఇళ్ల నుండి వచ్చే సెప్టిక్ పైపులు పై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. డిసి లు,అధికారులు నేను అనుకున్న దానికన్నా మెరుగైన పని తీరు కనబరిచి రైతులకు, ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేసారన్నారు.ఈ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,డ్రైనేజి ఇరిగేషన్ నీటి సంఘం నాయకులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించేదే పిఎఐ

**- ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ**





**ముదినేపల్లి,మేజర్న్యూస్ :**గ్రామాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించేందుకు పిఏఐ సర్వే దోహద పడుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ (పిఏఐ) పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీలు ఆర్థికాభివృద్ధిని పర్యవేక్షించి మెరుగుపరచడానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులు , ఎంపీటీసీలు ,కార్యదర్శిలు ,ఇతర మండల సిబ్బందికి శిక్షణ ఇచ్చి స్థానిక గ్రామాభివృద్ధి ప్రణాళికలను సమర్ధవంతంగా రూపొందించడానికి సహాయపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై రామకృష్ణ ,వైస్ ఎంపీపీ రాచూరి రాధ, డిప్యూటీ ఎంపీడీవో అశోక్ ,ఏవో రమణారావు , ఎమిలి కుమారి ,సుబ్బారావు ,సర్పంచులు ,ఎంపీటీసీలు , కార్యదర్శులు పాల్గొన్నారు.

## దుర్గా మధురశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



కొయ్యలగూడెం,రూరల్ మేజర్ న్యూస్. : విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివిఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత వి.స్వామి పేర్కొన్నారు. వి ఎస్ ఎన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ జూనియర్ ఎంపీసీ చదువుతున్న పాక దుర్గా మధుర శ్రీ పెదవేగిలో అంబేద్కర్ గురుకుల పాఠశా లలో జరిగిన శపక్ తక్రా ఆటల పోటీలలో జిల్లాస్థాయిలో తన ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిందని స్వామి తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లా సానికి దోహదపడుతూ, తమ జీవితంలో ఉన్నత శిఖరా లను అధిరోహించడానికి ఎంతో సహకరిస్తా యని,విద్యతో పాటు క్రీడలలో కూడా తమ ప్రతిభను కనబరిచాలని స్వామి విద్యార్థిని దుర్గా మధురశ్రీకి పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థినిని వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్,అధ్యాపక బృందం, స్నేహితులు, అభినందించారు.

# 13,6వ డివిజన్ సీసీ రోడ్డులను పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్న్యూస్ :** ప్రజల ఆనందమే తనకు నిజమైన ఆత్మసంతృప్తిని కలిగిస్తుందనీ ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. అదేలక్ష్యంతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్ల రూపురేఖలు మార్చేస్తున్నామనీ స్పష్టం చేశారు.ఏలూరు 13,6 డివిజన్ల లో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న నూతన రహదారుల నిర్మాణ పనులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్నిప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తవగా మరికొన్ని చోట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి రోడ్లనిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలంటూ ఆదేశించారు. అలాగే స్థానిక మహిళలతో మాట్లాడిన ఆయన వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ తమకిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ గతవైసిపి ప్రభుత్వపాలనలో రహదారులు అస్తవ్యస్తంగా, గుంతల మయంగా మారిపోయాయనీ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు ,కో -ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్ పెదబాబు, నాయకులు ఇసుకపల్లి తాతారావు, డివిజన్ ఇన్చార్జులు పూజారి నిరంజన్, మెరుగుమాల శ్రీనివాసరావు, కో ఇన్చార్జిలు ఎండి దావూద్, మాకాల రమేష్, డివిజన్ల నాయకులు ఉడిరాజశేఖర్, కటికతల యేసు,వంగలపూడి ప్రసాద్, సుంకర మురళి, నేరూసు రాము,జనసేన రాజు, చోటే, పెంటకోట రమేష్,డాక్టర్ వాసు, ఈశ్వర్, దుర్గా మణికంఠ, ఎండి కాజా, అప్పారావు పాల్గొన్నారు.

### జీలుగుమిల్లి సొసైటీ చైర్మన్‌గా సరిపల్లి సత్యనారాయణ రాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లి సొసైటీ చైర్మన్‌గా సరిపల్లి సత్యనారాయణ రాజుని కూటమి ప్రభుత్వం నియమించింది. శుక్రవారం రాష్ట్ర సహకార శాఖ స్పెషల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ జీలుగుమిల్లి సొసైటీకి త్రిసభ్య కమిటీ ప్రకటించారు. చైర్ పర్సన్ గా సరిపల్లి సత్యనారాయణ రాజు నియమించగా, సభ్యులుగా వెలగల అజయ్ కుమార్, వనమా వెంకటేశ్వరరావులు నియమించారు .నూతన చైర్మన్ సరిపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సొసైటీ చైర్మన్ గా అవకాసం ఇచ్చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాముకి అభినందనలు తెలిపారు.

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రసాద్‌కు ఘన సత్కారం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మండలం మానురు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్న తేరా ప్రసాద్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు సత్కరించారు. యుటిఎఫ్ లో అనేక పదవులు అలంకరించిన తేరా ప్రసాద్‌ని సన్మానిస్తున్న అభినందనలు తెలియజేస్తున్న యుటిఎఫ్ ఏలూరు జిల్లా ప్రధాన నాయకత్వం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిని,జిల్లా అధ్యక్షులు షేక్ ముస్తఫాలీ, ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి రవికుమార్ దంపతులు, ఆర్థిక కోశాధికారి రంగమోహన్ దంపతులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ బంటు మోహన్రావు,జిల్లా కార్యదర్శి కె కమల్ కుమార్,డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ తేరా రాజేష్,తేరా దేవ సుందరం సహోదరులు, యుటిఎఫ్ పెదపాడు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, ఆరవల్లి రవికుమార్, మాజీ ఏఎంఓ వై శరత్,వి ప్రభాకర్, రంగమోహన్ తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు.

### ఫ్యాన్ ఇండియా అవార్డుకు భవాని ఎంపిక కావటం అభినందనీయం



మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటంలో అకుంఠిత దీక్షను కనబరిచిన మండవల్లి మండలం చిన్న అగ్రహారంకి చెందిన (లేటు) కిలాడి శ్రీనివాసరావు , జ్యోతిల కుమార్తె కిలాడి భవాని శ్రీ చైతన్య హైస్కూల్ హిందీ టిచర్‌గా పని చేస్తున్నారు, టిచర్స్ డే సందర్భంగా ఫ్యాన్ ఇండియా ఎడ్యుకేషనల్ అవార్డుకు ఎంపికైయారు,ఈ అవార్డుకు ఎంపిక కావడం తమకు ఆనందంగా ఉందని భవాని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 14 ఆదివారం గుంటూరులో భవాని ఈ అవార్డును ప్రముఖుల చేతులు మీదిగా అందుకోనున్నారు. ఆమె స్వయంకృషితో అవార్డులు తీసుకునే స్థాయికి రావడం సంతోషంగా ఉందని తల్లి జ్యోతి, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, గ్రామప్రజలు, భవాని కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవాని విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు కనిపెడుతూ వారి చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా కృషి చేస్తారు. దేశం సమాజం. అవసరాలకు అనుగుణంగా వ్యవహరించే సమర్థులుగా తీర్చిదిద్దుతారు. పిల్లల్లో ఆత్మగౌరవం భద్రత ప్రభావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తారన్నారు.

# వైద్య విద్యలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం అవసరం





- టారిఫ్ సమస్య తాత్కాలికమే - ఆక్వా రైతులు ఆందోళన వద్దు
- గాంధీయ సోషలిజమే బిజెపి విధానం
- ఛాయ్ పై చర్చలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

**భీమవరం,మేజర్ న్యూస్ :** వైద్య కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పని చేయడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని, అలాగే కొత్త విద్యా విధానం ద్వారా విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులను ఎంచుకోవచ్చని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు.డిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో చాయ్ పై చర్చ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణతో కలసి . మాధవ్ పాల్గొని ?వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు అడిగిన ప్రశ్నలకు వారితో కలసి చాయ్ తాగుతూ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ఆక్వా రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వివరించడం జరిగిందని, భవిష్యత్తులో రైతులు ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.కొత్తగా 20 దేశాలలో మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.స్వయం సమృద్ధి భారత్‌గా మన దేశం మారాలని, స్వదేశీ ఉద్యమం ద్వారా అగ్ర రాజ్యాల పెత్తనాన్ని నియంత్రించవచ్చని మాధవ్ తెలిపారు. టారిఫ్ సమస్యలు రాబోయే ఆరు నెలల్లో పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, గాంధేయ సోషలిజమే బీజేపీ విధానమని ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఎన్ఆర్ అసోసియేషన్ సెక్రటరీ గాదిరాజు బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు, బీజేపీ సీనియర్ నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, కాయిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ డిపో ప్రాజెక్ట్ పూర్తయితే ఏడాదికి వెయ్యికోట్ల ఆర్థిక లావాదేవీలు

- విలేకరుల సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** వెనుకబడ్డ మారుమూల ప్రాంతాలు కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబుగారి సహకారంతో పట్టుబట్టి పోలవరం ప్రాంతానికి ఈ నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టును తీసుకొస్తున్నామని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. శుక్రవారంకలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తో కలిసి నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు సంబంధించి సమీక్ష అనంతరం ఎంపి పుట్టా మహేష్ కుమార్ పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేవీ అధికారులతో కాకినాడ, విశాఖ తీర ప్రాంతం ఇక్కడికి దగ్గరగా ఉండటం వల్ల కూడా కేంద్రం తమ ప్రతిపాదనను ఆమోదించిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, అపోహలు వీడి స్థానిక ప్రజలంతా సహకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

సుమారు రూ.2500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేసే ఈ ప్రాజెక్ట్ వలన ఎన్నో ఉద్యోగాలు, స్థానికులకు ఉపాధి కలుగుతుందన్నారు. డిఫెన్స్ వారు ఈ డిపో ఏర్పాటుకు అత్యంత రక్షణ చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైజాగ్ లో కూడా ఇటువంటి తరహా ప్రాజెక్ట్ ఉందని ఆయన గుర్తుచేశారు. దాదాపు 2 వేల మంది నేవీ సిబ్బంది ఇక్కడ పనిచేస్తారని అధికారులు తమకు చెప్పారని,స్కూళ్లు,కాలేజీలు, ఆసుపత్రులు, హోటళ్ల వంటివి రావడంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని



ఎంపీ అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన 'కేంద్రీయ విద్యాలయం' సంస్థను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని నేవీ అధికారులు చెప్పారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యాటకం కూడా అభివృద్ధి అవుతుందన్నారు.డిపో ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అని ఈ విషయం ఇందులో స్థానిక నాయకులకు, ఇతరులకు ఎటువంటి ప్రమేయం ఉండదన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వాసితు లకు పూర్తి న్యాయం చేశాకే పనులు ప్రారంభిస్తారని, త్వరలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అంగీకారం తీసుకుంటామన్నారు. ఎంపీ కృషివల్లే ఈ ప్రాజెక్ట్ పోలవరం ప్రాంతానికి వచ్చిందని చెబుతూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎవరు అవినీతి పరులో తేల్చుకుందాం!



- దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి
- వైసీపీ దుష్ప్రచారాలను ఖండించిన టిడిపి నేతలు

**తణుకు,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణపై వైసీపీ శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారాలను టిడిపి నేతలు తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై బురద జల్లేందుకు చేస్తున్న కుట్రలు సరికాదన్నారు. ఈ మేరకు శుక్రవారం తణుకులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాధాకృష్ణపై చేసిన అవినీతి ఆరోపణలపై ఆధారాలు ఉంటే తీసుకురావాలని బహిరంగ చర్చలో ఎవరు అవినీతిపరులో తేల్చుకుందామన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తేతలి సొసైటీ అధ్యక్షులు మట్టా వెంకట్ మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో అవినీతి ఎలా చేయవచ్చో నేర్పించిన ఘనుడు మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు.2009 నుంచి 2014 వరకు కారుమూరి చేసిన అవినీతిని బహిర్గతంగా మాట్లాడిన సాయిబాబారెడ్డి ఇప్పుడు నీతులు వల్లించడం ఎంతవరకు సబబు అన్నారు. కారుమూరిని బందిపోటు అంటూ వ్యాఖ్యానించి ఇప్పుడు వైసీపీలో ఉండి డెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా మాట్లాడుతున్నారని చెప్పారు. తణుకు మండలం టిడిపి అధ్యక్షులు పితాని మోహన్‌రావు మాట్లాడుతూ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్న నాయకుడు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.అలాంటి వ్యక్తిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. వైసీపీ లీగల్ సెల్ నాయకులు వెలగల సాయిబాబారెడ్డి చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు.టిడిపి నాయకులు కడియాల సూర్య నారాయణ మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేస్తున్న సవాల్‌కు తామంతా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గత అయిదేళ్ల కాలంలో చేసిన అవినీతిని ఆధారాలతో బయట పెడతామన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి పార్థసారథి హామీ

- బాలరావమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మండవ రామకృష్ణ వెల్లడి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవస్థానమునకు భక్తుల సౌకర్యార్థం కళ్యాణ మండపాన్ని మరియు పిఎసిఎస్‌కు రసాయనిక ఎరువులు నిల్వ ఉంచుటకు ఒక స్టాక్ రూమ్ నిర్మాణాన్ని త్వరలో శంకుస్థాపన చేద్దామని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారని దేవస్థానం చైర్మన్ మండవ రామకృష్ణ తెలిపారు. మండల పరిధి తోటపల్లి గ్రామంలో వెలసి భక్తుల పూజలు అందు కుంటున్న శ్రీశ్రీశ్రీ దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవస్థానానికి, తోటపల్లి పిఏసిఎస్‌కు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మంత్రి పార్థసారథిని శుక్రవారం మర్యాదపూర్వకంగా విజయవాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మండ వ రామకృష్ణ, నూజివీడు నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు,దేవస్థానం పాలకవర్గ సభ్యులు, పిఏసిఎస్ చైర్ పర్సన్, పాలకవర్గ సభ్యులు, నర్సింగపాలెం పిఏసిఎస్ చైర్ పర్సన్ పొన్నం రామ చంద్రరావు (ఎర్రబాబు)తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న సేవలో విశాఖపట్నం ఎంపీ భరత్



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు భరత్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే పెనుమత్స ధర్మరాజు శుక్రవారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు. దేవస్థానం అధికారులు స్వామివారి జ్ఞాపికను అందించారు.ఈ క్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి,మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపురాజు, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, సుంకవల్లి బ్రహ్మయ్య, ఇమ్మడి రత్నాజీ, కూరాకుల బుజ్జి,వి.వం ప్రసాద్, కూటమి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన ఎపిటిఎఫ్ నిరసన వారం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న నిరసన వారం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు తాడేపల్లిగూడెం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు పెండింగ్ లో ఉన్న నాలుగు కరువు బత్యాన్ని వెంటనే విడుదల చేయాలని 12వ పిఆర్సి కమిషనర్ ప్రకటించాలని మధ్యంతర భృతిని 30శాతం ప్రకటించాలని ఈ హెచ్ ఎస్ ను 25 లక్షల రూపాయల పరిమితికి పెంచాలని, ఉపాధ్యాయులకు పని భారమైన యాప్స్ అసైన్మెంట్ బుక్ లెట్స్ రద్దుచేసి పని భారం తగ్గించాలని బోధన కి ఉపాధ్యాయులు పరిమితం చేయాలన్న కల డిమాండ్లతో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కాళీకృష్ణ కు తమ మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమం లో పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ విజయ కుమారి, సహాయకార్యదర్శి లంకా రాజు, పట్టణ అధ్యక్షులు కె.రమేశబాబు,ప్రధాన కార్యదర్శి ఎం. నాగరాట్నాలు, మండల ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, మండల నాయకులు ఎం. పుష్పరాజు, ఎం. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.